# రక్షణ

**అపో॥ కార్య॥ 4:12** - మరి ఎవరి వలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను. గాని ఆకాశముక్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము. అనెను.

**హెబ్రీ॥ 5:8-10** - ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను మరియు ఆయన సంపూర్ణ సిద్ధి పొందినవాడై, మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారి కందరికిని నిత్యరక్షణకు కారకుడాయెను.

**యోహాను॥ 5:24** - నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచు వాడె నిత్యజీవము గలవాడు : వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

**హెబ్రీ 9 : 28** - అలాగుననే క్రీస్తు కూడా అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి తన కొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపములేకుండా రెండవసారి ప్రత్యక్షమగును.

**యోహాను 3:18** - ఆయన యందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు. విశ్వసింపని వాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచలేదు. గనుక వానికి ఇంతకు మునేపే తీర్పు తీర్చబడెను.



మనమే సంతోషపరచుకొనక బలహీనుల దౌర్బల్యములను భరించుటకు బద్ధులమై యున్నాము.

**మత్తయి 6 : 33** - కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి అప్పుడవన్నియు మీకను గ్రహింపబడును.

**రోమా 12:12** - నిరీక్షణ గలవారై సంతోషించుచు శ్రమ యందు ఓర్పు గలవారై ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి.

**లూకా 16:10** - మిక్కిలి కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును. మిక్కిలి కొంచెములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయంగా ఉండును.

**లూకా 9:23** - మరియు ఆయన అందరితో ఇట్లనెను. ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని ప్రతిదినము తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను.

**లూకా 6:30, 31** - నిన్నడుగు ప్రతివానికిని ఇమ్ము నీ సొత్తు ఎత్తుకొని పోవువాని యొద్ద దాని మరల అడుగువద్దు మనుష్యులు మీకేలాగు చేయువలెనని మీరు కోరుదరో ఆలాగు మీరును వారికి చేయుడి !

**మార్కు 16:15** - మరియు మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి

**మత్తయి 18:5** - మరియు ఈలాటి యొక బిడ్డను నా పేరట చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును.



# క్షమాపణ

**1 యోహాను 1 :9**- మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.

**హెబ్రీ 8 : 12** - నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసి కొనననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

**ఎఫెసీ 4 : 32** - ఒకనియెడల ఒకడు దయకలిగి కరుణా హృదయులై క్రీస్తు నందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.

**యోహాను 20:23** - మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును, ఎవరి పాపములు మీరు నిలిచియుండనిత్తురో అవి నిలిచియుండునని వారితో చెప్పెను.

**లూకా 17:3,4** - మీ విషయమై మీరే జాగ్రత్తగా ఉండుడి నీ సహోదరుడు తప్పిదము చేసిన యెడల అతని గద్దించుము. అతడు మారు మనఃస్సు పొందిన యెడల అతని క్షమించుము. అతడు ఒక దినమున ఏడుమారులు నీ యెడల తప్పిదము చేసి యేడుమారులు నీ వైపు తిరిగి - మారు మనస్సు పొందితి ననిన యెడల అతని క్షమింపవలెననెను.



ధన్యుడవగుదువు; నీతిమంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారము పొందుదువని చెప్పెను.

**యిర్మియా 29:11** - నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు ఇదే యెహోవా వాక్కు

**1 యోహాను 3:17** - ఈ లోకపు జీవనోపాధి గలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంతమాత్రమును కనికరము చూపని వానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును?

**హెబ్రి 12:14** - అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు.

**2 తిమోతి 2 : 15** - దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము.


**ఫిలిప్పీ 4:8** - మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద ధ్యానముంచుకొనుడి.

**WINGS OF FAITH MISSION**
Opp. Ritam's College
Official Colony, Savaram Road,
**TANUKU** - 534 211
INDIA
email : wingsoffaithmission@gmail.com

Promise Book produced by IMOF inc.
www.imofinc.org



# దేవుని యొక్క వాగ్దాన పుస్తకము



తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు మనలను పిలిచిన వాని గూర్చిన అనుభవ జ్ఞానమూలముగా ఆయన దైవశక్తి జీవమునకు భక్తికిని కావలసిన వాటి నన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవ జ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక. ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని దేవ స్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. (2వ పేతురు 1:2-4)



**ఎఫెసీ 4:29** - వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడిగాని దుర్భాష యేదైనను మీనోట రానియ్యకుడి.

**2వ కొరింథీ 10:5,6** - మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేయ సిద్ధపడియున్నాము.

**1 కొరింథీ 13:3-7** - బీదల పోషణకొరకు నా ఆస్తిఅంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమలేని వాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు. ప్రేమ, దీర్ఘకాలము సహించును దయ చూపించును ప్రేమ మత్సరపడదు: ప్రేమడంబముగా ప్రవర్తింపదు, అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటిని తాళుకొనును అన్నిటిని నిరీక్షించును అన్నిటిని ఓర్చును.

**రోమా 14:13** - కాగా మనమిక మీదట ఒకనినొకడు తీర్పుతీర్చకుందము ఇదియుగాక సహోదరుని అడ్డమైనను ఆటంకమైనను కలుగజేయకుందుమని మీరు నిశ్చయించుకొనుడి

**రోమా 15:1** - కాగా బలవంతులమైన మనము మనలను



**యోహాను 3:16** - దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.

**రోమా 6:23** - ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము; అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసు నందు నిత్య జీవము.

**1థెస్సలొనీ 5:9** - ఎందుకనగా మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా రక్షణ పొందుటకే దేవుడు మనలను నియమించెను గాని ఉగ్రతపాలగుటకు నియమింపలేదు.

**2 కొరింథీ 5 : 17** - కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను.

**ప్రకటన 3 : 20** - ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము.

**యోహాను 14 : 6** - యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు.

**రోమా 10:9**- అదేమనగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు.

# ప్రోత్సాహం

**యెహోషువ 1:9** - నేను నీకు ఆజ్ఞ ఇచ్చియున్నాను గదా, నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము, దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును.

**హెబ్రీ 13:5,6** - ధనాపేక్షలేనివారై మీకు కలిగినవాటితో తృప్తిపొంది యుండుడి నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా! కాబట్టి ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యముతో చెప్పగలవారమైయున్నాము.

**మత్తయి 19:26** - యేసు వారిని చూచి - ఇది మనుష్యులకు అసాధ్యమే గాని దేవునికి సమస్తమును సాధ్యమని చెప్పెను.

**యెషయా 40 : 31** - యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు. వారు పక్షిరాజువలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు. సొమ్మసిల్లక నడిచిపోవుదురు.

**ఫిలిప్పీ 4:19** - కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసు నందు మహిమలో మా ప్రతీ అవసరమును తీర్చును.



**2కొరింథీ 10:4** - మా యుద్ధోపకరములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట ధుర్గములను పడద్రోయజాలినంత బలము కలవైయున్నవి.

**యోహాను 16:33** - నా యందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును. అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నానని.

**కీర్తనలు 44:7** - మా శత్రువుల చేతిలో నుండి మమ్మును రక్షించువాడవు నీవే మమ్మును ద్వేషించువారిని సిగ్గుపరచువాడవు నీవే.

**యాకోబు 4:7** - కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి. అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును.

**కీర్తనలు 34:19**- నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటన్నిటిలో నుండి యెహోవా వానిని విడిపించును.

**ప్రకటన 3:21** - నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనము నందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతో కూడ నా సింహాసనమందు కూర్చుండనిచ్చెదను.

**ప్రకటన 2:26, 27** - నేను నా తండ్రి వలన అధికారము పొందునట్లు జయించుచు అంతమువరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనుల మీద అధికారము ఇచ్చెదను.



# స్వస్థత

**యెషయా 53 : 5** - మన యతి క్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.

**1 పేతురు 2 : 24** - మన పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందితిరి.

**కీర్తనలు 103:2,3** - నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము ఆయన నా దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.

**అపోస్తకార్యములు 10:38** - అదేదనగా నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.

**లూకా 8:48** - అందుకాయన - కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను.సమాధానము గలదానవై పొమ్మని ఆమెతో చెప్పెను.



**మార్కు 11:24** - అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.

**యాకోబు 5:14,15** - మీలో ఎవడైనను రోగియైయున్నాడా ? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను.

**లూకా 9:12** - ఆయన తన పండ్రెండుమంది (శిష్యులను) పిలిచి, సమస్తమైన దయ్యముల మీద శక్తిని అధికారమును, రోగములు స్వస్థపరచువరమును వారికనుగ్రహించి దేవుని రాజ్యమును ప్రకటించుటకును రోగులను స్వస్థపరచుటకును వారినంపెను.

**యోహాను 14:12** - నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను. గనుక నేను చేయు క్రియలు నా యందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

**సామెతలు 3 : 7,8** - నేను జ్ఞానిని గదా అని నీవనుకొనవద్దు యెహోవా యందు భయభక్తులు కలిగి చెడుతనము విడిచిపెట్టుము అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యమును నీ యెముకలకు సత్తువయు కలుగును.

# క్రైస్తవ జీవితం

**యోహాను 13:24,35** - మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీని బట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను.

**యాకోబు 4:17** - కాబట్టి మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును.

**2 పేతురు 2 : 12** - అన్యజనులు మిమ్మును ఏ విషయములో దుర్మార్గులని దూషింతురో, ఆ విషయములో వారు మీ సత్క్రియలను చూచి, వాటిని బట్టి దర్శనదినమున దేవుని మహిమపరచునట్లు వారి మధ్యను మంచి ప్రవర్తన గలవారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడి యుండుడి.

**మత్తయి 5:44** - నేను మీతో చెప్పునదేమనగా మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులైయుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.

**లూకా 14:13:14** - అయితే నీవు విందు చేయునప్పుడు బీదలను అంగహీనులను కుంటివాండ్రను గ్రుడ్డివాండ్రను పిలువుము. నీకు ప్రత్యుపకారము చేయుటకు వారికేమియులేదు. గనుక నీవు



**మత్తయి 6:14-** మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును.

**మార్కు 11:25,26** - మీకు ఒకని మీద విరోధమేమైనను కలిగియున్న యెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి, అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును.

**యెషయా 43:25** - నేను నేనే నా చిత్తనుసారముగా నీ యతిక్రమములను తుడిచి వేయుచున్నాను. నేను నీ పాపములను జ్ఞాపకము చేసికొనను.

**యెషయా 44:22** - మంచు విడిపోవునట్లుగా నేను నీ యతిక్రమములను మబ్బు తొలగునట్లుగా నీ పాపములను తుడిచివేసియున్నాను. నేను నిన్ను విమోచించియున్నాను. నా యొద్దకు మళ్లుకొనుము.

**మత్తయి 26:28** ఇది నా రక్తము, అనగా పాప క్షమాపణ నిమిత్తము అనేకులు కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము.

**2 దిన వృత్తాంతములు 6 : 14** - నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును.



# విజయం

**1 యోహాను 5:4,5** - దేవుని మూలముగా పుట్టినవారందరును లోకమును జయించుదురు లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్పలోకమును జయించువాడు మరి ఎవడు ?

**లూకా 10:19-** ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను, ఏదియు మీకెంత మాత్రమును హానిచేయదు.

**1యోహాను 4:4** - చిన్న పిల్లలారా, మీరు దేవుని సంబంధులు, మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు.

**రోమా 8:37** - అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము.

**2 కొరింథీ 2:14** - మా ద్వారా ప్రతి స్థలమందు క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనుపరచుచు ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము.

**1కొరింథీ 15:57** - అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక.



**గలతీ 6:9** - మనము మేలు చేయుట యందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంటకోతుము.

**2 కొరింథీ 9:8** - మరియు అన్నింటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధి గలవారై ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు దేవుడు మీ యెడల సమస్త విధములైన కృపను విస్తరింప చేయగలడు.

**యెషయా 41:10** - భూదిగంతముల నుండి నేను పట్టుకొని దాని కొనల నుండి పిలుచుకొనినవాడా, నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచు కొంటిననియు నేను నీతో చెప్పియున్నాను. నీకు తోడైయున్నాను భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను దిగులు పడకుము. నేను నిన్ను బలపరతును. నీకు సహాయము చేయువాడను నేనే నీతియను. నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందును.

**1 కొరింథీ 15 : 58** - కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువు నందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి.

**రోమా 8 : 28** - దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తమందు సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.